www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

శనివారం 19-09 - 2026
సంపుటి : 2 సంచిక : 138
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

## దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును స్వాగతించిన బీజేపీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** దానం నాగేందర్ అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పును భారతీయ జనతా పార్టీ స్వాగతించింది. ప్రజాస్వామ్య పరిరక్షణ, న్యాయం కోసం బీజేపీ అనేక రోజులుగా పోరాటం చేస్తోందని బీజేపీఎల్పీ నేత తెలిపారు.ఒక పార్టీ తరఫున గెలిచి, అనంతరం మరో పార్టీ తరఫున కొనసాగుతున్న దానం నాగేందర్ వ్యవహారంపై బీజేపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించిందని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడం ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన పరిణామమని, ఈ తీర్పు ప్రజాస్వామ్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని, ఇతర పార్టీల నుంచి తమ వైపు వచ్చిన ఎమ్మెల్యేలతో

2వ పేజీలో...



## వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి
# అవసరమైన సహకారం అందించాలి
### కేంద్ర మంత్రిని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కోరారు.దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారిని కలిసి వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజురు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలని కోరుతూ వివరాలతో వినతిపత్రాన్ని అందజేశారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని తెలిపారు. అలాగే, తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్న ఆలోచనతో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. ఖఓంజఉ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించిన విషయాన్ని ఈ



## నందిగ్రామ్లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్కు మద్దతు ప్రకటించిన మమత!

**నందిగ్రామ్ బరి నుంచి తప్పు కున్న మమత వర్గం అభ్యర్థి**
**కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ**
**ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత**
**బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నంది గ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు.



## మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

- టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం
- మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు
- ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
- రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం
- కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని

పశ్చిమబెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పంది ంచారు. మమతా బెనర్జీ నేతృత్వం లోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రక టించిన ఆయన..” బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చే ందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ‘మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాం గ్రెస్’ అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

2వ పేజీలో...

### మా ఆస్తులు తీసుకుని రూ.1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు
# కేటీఆర్ సవాల్..!

**బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న కేటీఆర్**
**హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రంబవళ్లు ప్రయత్నించామని వెల్లడి**
**కేసీఆర్కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు**

2వ పేజీలో...



ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరు చుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ లను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని ఆయన ఆరోపిం దారు. కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఒక సంచలన ఆఫర్ విసిరారు. “మా కుటుంబ ఆస్తులన్నింటినీ ప్రభుత్వమే తీసుకుని, దానికి ప్రతిఫలంగా మాకు రూ. వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడ సంతకం పెట్టమన్నా పెడతాను. మిగిలిన రూ. 99,000 కోట్లతో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయండి” అని సవాల్ చేశారు. అలాగే భూకేటాయింపుల ఆరోపణలపై మాట్లాడుతుండగా, గతంలో

### కేసీఆర్, హరీశ్ రావు భూములపై
# పూర్తి ఆధారాలు ఉన్నాయి

**కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్లో ఉన్నారన్నపొంగులేటి**
**2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న**
**తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్ కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ.5.40 కోట్ల ప్రభుత్వ

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం...

**భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉ ంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్. 02**
**కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య.**
**కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ**

2వ పేజీలో...





## రేవంత్ రెడ్డికి రూ.1000 కోట్ల ఆఫర్

**హైదరాబాద్ 18:** సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం మరియు నిర్వహణపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పేరుతో భారీ ఎత్తున నిధులు దుర్వినియోగం అయ్యాయని, లక్ష కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ఆయన పదే పదే ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అధికార వర్గాల నుంచి వస్తున్న విమర్శలు రాష్ట్ర రాజకీయాల్లో మరోమారు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత వర్గాల

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

సిద్దిపేట

**సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన**
**వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య**
**3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్**
**తన ఆస్తులన్నీ అఫిడవిట్లో ప్రకటించానని స్పష్టీకరణ**
**అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు**

2వ పేజీలో...



**సిద్దిపేట18:** సిద్దివేటలోని తన భూములను పరిశీలిం చేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తో వికసిత్ భారత్
## యంగ్ లీడర్స్ డైలాగ్ 2027 పోస్టర్ ఆవిష్కరణ!



**కరీంనగర్18:** తెలంగాణ రాష్ట్ర యువతీ యువకులు నేరుగా దేశ ప్రధాని ని కలిసే గొప్ప అవకాశంభారత్ భవిష్యత్తును మార్చే ఆలోచన మీ దగ్గరుందాఅయితే వెంటనే మైభారత్ పోర్టల్ లో నమోదు చేసుకోండి.మీ ఐడియాతో భారత్ భవిష్యత్తును మార్చండి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027’ కోసం ఎఎఎష్ట్రజీతీజీబి.ఐనీల.తిని లో వెంటనే సైన్-అప్ చేయండి.మన తెలంగాణ రాష్ట్ర యువత సత్తా ఢిల్లీ వేదికగా చాటుదాం.15-29 ఏళ్ల యువతీ యువకులారా ఈరోజే మీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయండి! రిజిస్ట్రేషన్ చేయుటకు సెప్టెంబర్ 30 చివరి తేదీ తెలంగాణ రాష్ట్ర అన్ని కళాశాలల యాజమాన్యం పూర్తి సహకారం అందించాలని మన తెలంగాణ రాష్ట్రం మైభారత్ నమోదు ప్రక్రియ లో ముందంజలో ఉ ండేలా మీ భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమం లో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు, జిల్లా యువజన అధికారి గోలి తిరుపతి రెడ్డి, కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్ మై భారత్ వాలంటీర్ బకారం అక్షయ్ పాల్గొన్నారు.

## దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును స్వాగతించిన బీజేపీ

మొదటిపేజీ తరువాయి...

రాజీనామా చేయించాలని బీజేపీ డిమాండ్ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించింది. బీజేపీ న్యాయం, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిందని, బీజేపీఎల్పీ నేతగా తాను దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని తెలిపారు. సంబంధిత ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలని ఆయన డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లకుండా, తీర్పును గౌరవించి వెంటనే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. ఈ వ్యవహారంలో ప్రతివాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు బీజేపీ తరఫున కేవియట్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. కేవియట్‌ను రేపటిలోగా ఫైల్ చేస్తామని వెల్లడించారు. ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ పార్టీకి నిజమైన గౌరవం ఉంటే, పార్టీ మారిన ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి ప్రజల తీర్పును స్వీకరించాలని బీజేపీ డిమాండ్ చేసింది.

## రేవంత్ రెడ్డికి రూ.1000 కోట్ల ఆఫర్

మొదటిపేజీ తరువాయి...

నుంచి తీవ్రస్థాయిలో స్పందన వెలువడింది. ముఖ్యమంత్రికి తాము ఒక వినూత్నమైన ప్రతిపాదన ఇస్తున్నామని, కేవలం వెయ్యి కోట్లు మాత్రమే తమకు ఇస్తే మొత్తం ప్రాజెక్టును వారికి అప్పగించేస్తామని ప్రత్యర్థులు సవాల్ విసిరారు. మిగిలిన తొంభై తొమ్మిది వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వివిధ సంక్షేమ హామీల అమలు కోసం ఖర్చు చేసుకోవచ్చని సూచించారు. కాళేశ్వర ప్రాజెక్టు విషయంలో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ రాష్ట్రవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతోనే ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణంపై అనవసరమైన రాద్ధాంతం మానుకోవాలని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు, అంచనాలే ప్రధాన ధ్యేయంగా అడుగులు వేస్తోంది. పాలనాపరమైన నిర్ణయాల్లో పారదర్శకత పాటిస్తూ ముందుకు వెళ్తున్నామని యంత్రాంగం చెబుతోంది. ఏదేమైనప్పటికీ ఈ ప్రాజెక్టు చుట్టూ అలుముకున్న రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల పర్వం ప్రస్తుత పరిణామాల్ల [illegible]

## వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలి

మొదటిపేజీ తరువాయి...

సందర్భంగా ప్రస్తావిస్తూ అందుకు కేంద్ర మంత్రి కి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రికి ఢిల్లీలో వినతిపత్రం అందించిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని, అలాగే సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

## మా ఆస్తులు తీసుకుని రూ.1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు కేటీఆర్ సవాల్..!

మొదటిపేజీ తరువాయి...

కేసీఆర్కు వెయ్యి ఎకరాల భూమి ఉందంటూ అసత్య ప్రచారం చేశారని, కానీ ఇటీవల అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్కు ఉన్నది కేవలం 67 ఎకరాలేనని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని, న్యాయపరంగానూ, రాజకీయంగానూ ఈ వేధింపులను ఎదుర్కొంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం...

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గతమంతా ఆక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

## మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా



వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

## నందిగ్రామ్లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్కు మద్దతు ప్రకటించిన మమత!

మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ అభ్యర్థి నామినేషన్ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకన్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు. ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీంభావం ఉంటుంది'' అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు. రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని



కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషనను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎన్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి...

మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన భూము లను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తు న్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. "ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్దివేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు. ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు'' అని ఆయన వ్యాఖ్యానించారు. తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్లో



స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

## నవంబర్ 25 న అంజిలి రెడ్డి వివాహం

**కడప18:** ఎక్స్ వేదికగా కుమార్తె వైఎస్ అంజిలి రెడ్డి వివాహానికి సంబంధించి బిగ్ అప్డేట్ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఇ,చ్చారు. ఈ నెల 24 న వైఎస్ అంజిలి రెడ్డి – సోమల రఘురామ్ రెడ్డి ల నిశ్చితార్థం . నవంబర్ 25 న వివాహం.. డిసెంబర్ 5 న రిసెప్షన్.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. తొలి పెళ్లి కార్డును జూఖీ ఘాట్ వద్ద పెట్టి మహానేత ఆశీస్సులు తీసుకున్నామని తెలిపారు.
నాన్న స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో.. – నా కుమార్తె వైఎస్ అంజిలి రెడ్డి – సోమల రఘురామ్ రెడ్డిల పరిశుద్ధ వివాహ మహోత్సవం జూఖీ కుటుంబంలో మరో సంతోషకరమైన క్షణం. ఇరువురి కలయిక దైవ సంకల్పం. నూరేళ్ల జీవితానికి శుభారంభం. ఈ నెల 24న నిశ్చితార్థం, నవంబర్ 25న పరిణయం, అలాగే డిసెంబర్ 5న రిసెప్షన్ వేడుక శుభవార్తను. దేవుడి ఆశీర్వాదంతో నాన్న ఘాట్ వేదికగా మీతో పంచుకోవడం అత్యంత ఆనందదాయకమని అన్నారు. కాబోయే నూతన వధూవరుల దాంపత్య జీవితం కన్నుల పండుగగా, – సుఖసంతోషాలతో



సాగాలని, అంజిలి రెడ్డి, రఘురామ్ రెడ్డిల.. – తొలి వివాహ ఆహ్వాన పత్రికను నా కుటుంబ సభ్యులతో, మరియు రఘురామ్ తల్లిదండ్రులతో కలిసి.. ఇడుపులపాయలోని నాన్న వైఎస్సార్ ఘాట్ వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. నాన్న దీవెనలు బిడ్డల జీవితాలకు కొండంత అండ. – ఆయన చూపిన సన్మార్గం వారికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని అన్నారు.

## ప్రజాభవన్‌లో 'ముద్దసాని' ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం.

**కరీంనగర్ 18:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో శుక్రవారం గణనాథునికి ఊటూరు ప్యాక్స్ చైర్మన్ ముద్దసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (ప్యాక్స్) డైరెక్టర్లు మందల బక్కారెడ్డి, కనవేణి మధునయ్య, గోపు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాసరెడ్డి, రేవెల్లి రాజలింగం, అరవేణి రామాంజనేయులు, తమిశెట్టి రాజేశ్, ముక్కెర సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ 18:** భూముల రీసర్వే నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో కొనసాగుతున్న భూముల సర్వేను కరీంనగర్ ఆర్డీవో షర్మిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే అధికారులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. రీ సర్వేతో భూముల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే చేసే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సాంకేతిక పరికరాలతో సర్వే చేస్తున్నందున హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో రెండు బృందాలు రీసర్వే చేస్తున్నాయని.. ఇప్పటివరకు 605 ఎకరాలు సర్వే చేసినట్లు తహసీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కనుకయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండ కోర్టుకు హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్




**హనుమకొండ 18:** ఎన్నికల సమయంలో నమోదైన కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు ఈరోజు హనుమకొండలోని కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల సమయంలో నమోదైన కేసుకు సంబంధించి కోర్టులో జరుగుతున్న విచారణలో భాగంగానే ఎమ్మెల్యే హాజరైనట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో 2 ఏళ్ల కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం



**బద్వేలు 18:** బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం కొండూరు గ్రామంలో "2 ఏళ్ల కూటమి ప్రభుత్వం ? సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బద్వేలు టీడీపీ ఇంచార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డికి స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షిత తాగునీటి సరఫరాకు చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ సెప్టెంబరు 18:** మారుమూల గ్రామాల్లో ప్రజలకు రక్షిత తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు. శుక్రవారం లింగాపూర్ మండలం కంచనపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన ఆయన తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షిత తాగునీటిని వినియోగించకపోవడం వల్ల వివిధ రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు పరిసర గ్రామపంచాయతీలను కలుపుకొని ఉమ్మడి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడి తాగునీటి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అందుబాటులో ఉన్న వనరులను పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, నీతి ఆయోగ్ కో-ఆర్డినేటర్ డా. బాలరాజు రాజారాం, సర్పంచ్ కనక పార్వతి, ఉప సర్పంచ్ కనక జ్యోతి రామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడికి కలెక్టర్ భరోసా...

**పోషణ బాధ్యత పై అధికారులతోమాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 18:** తన పోషణ, బాగోగులను కుమారుడు పట్టించుకోవడం లేదంటూ ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ వృద్ధుడికి కలెక్టర్ కె.హరిత భరోసా కల్పించారు. సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగజ్‌నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే వృద్ధుడు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వచ్చి తన కుమారుడు తన పోషణ, బాగోగులను పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. వృద్ధుడి పరిస్థితిని గమనించిన కలెక్టర్ కె.హరిత స్వయంగా ఆయన వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధుడి పోషణ విషయంలో అండగా ఉంటామని, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# అనుమతి లేకుండా చెట్లు నరికితే కఠిన చర్యలు

**డీఎఫ్ఓ బి. బాలమణి**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 18:** అనుమతి లేకుండా చెట్లను నరికివేయడం, అటవీ ఉత్పత్తులను అక్రమంగా తరలించడం, కలపను అక్రమంగా నిల్వ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి హెచ్చరించారు. చెట్లు పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు వర్షపాతం, భూగర్భ జలాల సంరక్షణ, వన్యప్రాణుల ఆవాసాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని డీఎఫ్ఓ తెలిపారు. ఒక చెట్టును నరికివేయడం వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా, వన్యప్రాణుల నివాస ప్రాంతాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.

అటవీ శాఖ అనుమతి లేకుండా చెట్లను నరికివేయడం, కలపను అక్రమంగా రవాణా చేయడం లేదా నిల్వ చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమంగా చెట్లను నరికివేస్తున్నట్లు లేదా అటవీ ఉత్పత్తులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించిన ప్రజలు వెంటనే సమీప అటవీ శాఖ కార్యాలయానికి లేదా సంబంధిత అటవీ అధికారులకు సమాచారం అందించాలని ఆమె కోరారు. అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ శాఖకు ప్రజలు సహకరించాలని జిల్లా అటవీ శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.

# అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** జిల్లాలో జాతీయ రహదారి 63 రహదారి నిర్మాణంలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63 విస్తరణలో అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 18:** జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ప్రపంచ చెవిటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో దివ్యాంగులకు న్యాయపరమైన సేవలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి అనుషా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్‌లతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.హరిత మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. దివ్యాంగ నిర్ధారణ శిబిరాలను జిల్లా ఆసుపత్రిలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం ద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులు వారికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి అనుషా మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు, న్యాయ సేవలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. దివ్యాంగుల కౌశల్ వికాస్, దివ్యాంగుల రోజ్గార్ సేతు కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసుల ప్రకారం హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రానున్న 2 రోజులలో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేసి, కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ గ్రామంలో రీ-సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే ప్రక్రియను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** ఓటరు జాబితా సమగ్ర సవరణ - 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనలో ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి, అభ్యంతరాలు/ సవరణలు ఉంటే నిర్ణీత గడువులో సంబంధిత ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్రంలో అక్టోబర్ 1, 2026 ను అర్హత తేదీగా తీసుకుని ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆమోదించిన, సవరించిన కార్యాచరణ ప్రకారం ఆగస్టు 17వ తేదీ నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువు ఉంటుందని, క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి పరిష్కరించే ప్రక్రియ ఆగస్టు 17వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. నవంబర్ 9వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. సవరించిన కార్యాచరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టిలో ఉంచుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ నమోదు తదితర అంశాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీల తరఫున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సవరించిన కార్యాచరణను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులంతా ఓటరు జాబితాను పరిశీలించాలి

**తహసీల్దార్ శ్రీనివాస్**

**ఓటరు జాబితా సవరణపై హియరింగ్**



**జననినాదం, తిర్యాణి 18:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఖైర్గూడ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఓటరు జాబితా సవరణలో భాగంగా హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, పేరులో లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి సవరణ చేసుకోవాలన్నారు. ఖైర్గూడ పీఎస్ నం.188 పరిధిలో 54 మంది ఓటర్లకు నో మ్యాపింగ్ ఉన్నట్లు గుర్తించామని, అనమలీస్ నమోదు కాలేదని పేర్కొన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ జాబితాను పరిశీలించి తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో నిర్ధారించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఎల్‌వోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ వేగవంతం చేసి పకడ్బందీగా పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** జిల్లా అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండలంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, విద్యా సంస్థలు, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో చేపడుతున్న ఫార్మ్ పాండ్ పనులు పరిశీలించి పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో నేపథ్యంలో ప్రభుత్వం భూగర్భ జల మట్టాన్ని పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంట, ఊట కుంట, నీటి కుంటల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. వర్షపు నీటిని పొలాలలోనే నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెంపు, పంటలకు నీటి లభ్యత కలుగుతాయని తెలిపారు. ఫార్మ్ పాండ్ పనులను నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అచలాపూర్ గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు భాగంగా బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన, ఓటర్ల వివరాల ధృవీకరణ, అభ్యంతరాలు, సంబంధిత రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేలా వేగం పెంచాలని, అర్హులైన ఓటర్ల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయడంతో పాటు తొలగింపులు, మార్పులు, చేర్పులకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ప్రజల నుంచి అందే అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, రికార్డులను సమగ్రంగా ధృవీకరించాలని తెలిపారు. గ్రామంలోని మహాదేవ వేద పాఠశాలను సందర్శించి ప్రధాన అర్చకులు/వేద పాఠశాల నిర్వాహకులతో మాట్లాడి పాఠశాల నిర్వహణ, వేద విద్యాబోధన, పురాతన గ్రంథాల వివరాలను తెలుసుకున్నారు. జ్ఞాన భారతం ప్రాజెక్టులో భాగంగా పురాతన తాళపత్ర గ్రంథాలు, చేతిరాత ప్రతులు, ఇతర ప్రాచీన మాన్యుస్క్రిప్టులను గుర్తించి, వాటి వివరాలను నమోదు చేయడం, సంరక్షించడం, డిజిటలైజేషన్‌కు అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విలువైన పురాతన గ్రంథ సంపదను భద్రపరిచి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నిర్మించిన సామాజిక ఇంకుడు గుంతను పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ నీరు నేరుగా పంట పొలాలలోకి ప్రవహించకుండా, ఆ నీటిని ఇంకుడు గుంత ద్వారా భూమిలోకి ఇంకేలా ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అధికారులు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, మెనూ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలు, విద్యా సంబంధిత అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా ప్రక్రియ పురోగతి, బూత్ స్థాయి అధికారుల పనితీరు, పెండింగ్‌లో ఉన్న ధృవీకరణలు, అభ్యంతరాలు, దరఖాస్తులు, రికార్డుల పరిశీలనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి దశలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడి మృతి



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి సెప్టెంబరు 18:** తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన కెరమెరి మండలం జనకాపూర్‌లో గురువారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. జనకాపూర్‌కు చెందిన జాదవ్ ప్రేమదాస్ కుమారుడు జాదవ్ సాహిల్ (యువకుడు) కొంతకాలంగా ఎలాంటి పని చేయకుండా మద్యం సేవిస్తూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురయ్యాడు. అనంతరం సమీపంలోని చేనికి వెళ్లి గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు.పురుగుల మందు తాగిన విషయాన్ని అదే గ్రామానికి చెందిన పవార్ జగదీష్‌కు ఫోన్ చేసి సాహిల్ తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం అంబులెన్స్‌లో తరలిస్తుండగా.. రాత్రి 8 గంటల సమయంలో ఆసుపత్రికి చేరుకునేసరికి సాహిల్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి తండ్రి జాదవ్ ప్రేమదాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

# వెదురు వస్తువుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

## కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### :కలెక్టర్ కె. హరిత





**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 18:** వెదురుతో తయారుచేసిన వస్తువులను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మట్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వెదురును 'పేదవాడి కలప'గా అభివర్ణించారు. వెదురు మొక్కలను విరివిగా పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. మేదరులు తమ నైపుణ్యంతో తయారు చేస్తున్న వెదురు వస్తువులు చౌకగా, పర్యావరణహితంగా ఉంటాయని తెలిపారు. ప్రజలు వెదురు వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మేదర కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.మేదర కులస్తులు తమ సంప్రదాయ నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకుని ఆధునిక అవసరాలకు అనుగుణంగా వెదురు ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. మేదరుల సమస్యల పరిష్కారానికి అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన మేదర కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ప్రతి ఒక్కరూ వెదురు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మేదరులు తయారు చేసిన వివిధ వెదురు వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెదురుతో తయారు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను కలెక్టర్ కె. హరితకు అందజేశారు.కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నదీమ్, ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా మేదర సంఘం ప్రతినిధులు సులువ కనకయ్య, దీకొండ సత్యనారాయణ, మేదర కులస్తులు,

# టీజేఏ ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఐక్యంగా పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయాలి:టీజేఏ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పార్వతి సురేష్



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 18:** జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు పార్వతి సురేష్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లో టీజేఏ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు.సమావేశం ప్రారంభంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు తుకారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనకు నివాళు లర్పించారు. అనంతరం టీజేఏ వ్యవస్థాపకుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీల ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీని ప్రకటించారు.

ఈ సందర్భంగా పార్వతి సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టీజేఏ నిరంతరం పనిచేస్తోందన్నారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధ్యక్షుడు మీర్జా షఫీ ఉల్లా బేగ్, ప్రధాన కార్యదర్శి బోయిరే సోమన్న మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టీజేఏ వ్యవస్థాపకుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.నూతన కమిటీజిల్లా అధ్యక్షుడు: మీర్జా షఫీ ఉల్లా బేగ్ ప్రధాన కార్యదర్శి: బోయిరే సోమన్నఉపాధ్యక్షులు: షేక్ ఫజల్, దీకొండ సంజీవ్, ఎర్ర రాజశేఖర్కార్యదర్శులు: కుటికెల వెంకటస్వామి, సొల్ల సందీప్, కొత్తపల్లి రమేశ్, కే. శివ,ప్రచార కార్యదర్శి: చాప్లే మోరేశ్వర్ఆర్గనైజింగ్ కార్యదర్శి: వద్నాల సందీప్ సంయుక్త కార్యదర్శులు: జాడి శ్రీనివాస్, లతకారి శంకర్ కోశాధికారి: తంగాళ్లపల్లి తిరుపతికార్యవర్గ సభ్యులు: కాచం గణేష్, అబ్దుల్ సఫీల్, సలాఉద్దీన్, అహ్మద్ అమీన్.పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రహదారికి తాత్కాలిక మరమ్మతులు



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి సెప్టెంబరు 18:** గ్రామ పంచాయతీ పరిధిలోని లక్మాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన దారి వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మట్టి కొట్టుకుపోయి కోతకు గురైంది. దీంతో గ్రామస్తులు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలు, బురద కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పాటు, గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ జాటోత్ శారదా ఉమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. బీటీ రోడ్డు నుంచి లక్మాపూర్ గ్రామం వరకు దెబ్బతిన్న ప్రాంతాల్లో గుంతలను మట్టితో పూడ్చి, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేశారు. వర్షాలతో కోతకు గురైన ప్రాంతాలను చదును చేసి వాహనాలు, ద్విచక్ర వాహనాలు సులభంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.తాత్కాలిక రహదారి ఏర్పాటుతో ప్రస్తుతం గ్రామస్తులకు రాకపోకల ఇబ్బందులు కొంతవరకు తొలగనున్నాయని స్థానికులు తెలిపారు. గ్రామానికి శాశ్వతంగా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# చెత్త రోడ్లపై వేయొద్దు.. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుదాం

## సర్పంచ్ జాధవ్ రాజశేఖర్

## స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

## స్వచ్ఛత పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున సర్పంచ్





**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ సెప్టెంబరు 18:** చెత్తను రోడ్లపై వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ జాధవ్ రాజశేఖర్ అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని, రోడ్లపై చెత్త వేయడం, మురుగునీరు నిల్వ చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకుండా బట్ట సంచులను వినియోగించాలని పిలుపునిచ్చారు. గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. విద్యార్థులు స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు జాధవ్ రమేష్, రాథోడ్ గోవింద్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## జీసీడీవో శకుంతల

## చెలిమేల పాఠశాల తనిఖీ



**జననినాదం,తిర్యాణి 18:** ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీసీడీవో శకుంతల అన్నారు. మండలంలోని చెలిమేల ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల)ను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యాబోధన, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన, భోజనం, వసతులు, ఇతర సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన తీరుపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి, లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆమె పేర్కొన్నారు.

# గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కొరకు ప్రణాళికల రూపకల్పన

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య శాఖల అధికారులతో గ్రామ సమృద్ధి, స్థితిస్థాపక ప్రణాళిక అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధి, ఆదాయ వనరులు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిని మెరుగుపరిచే లక్ష్యంతో గ్రామ సమృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల అవసరాలను జిల్లా స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు, కార్యక్రమాలతో అనుసంధానం చేసి గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు గ్రామాల అవసరాలు, సమస్యలను జిల్లా స్థాయిలో సమీక్షించాలని, గ్రామ పంచాయతీలు, స్వయం సహాయక సంఘాలు రూపొందించిన ప్రణాళికలను పరిశీలించాలని, ప్రతిపాదనలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి సమన్వయం చేయాలని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, విద్య, వైద్యం, త్రాగునీరు, పారిశుద్ధ్యం తదితర రంగాలకు సంబంధించిన అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని తెలిపారు. జీవనోపాధి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలతో ప్రణాళికను అనుసంధానం చేయాలని, వివిధ శాఖల నుంచి వచ్చే పథకాలు, నిధులను గ్రామ సమృద్ధి ప్రణాళిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమృద్ధి ప్రణాళిక అమలు, పురోగతిని జిల్లా స్థాయిలో పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలను జిల్లా, మండల స్థాయిలో సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ సమృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల సమ్మిళితం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవనం, వైద్యం, విద్య, నీటి పారుదల, మున్సిపల్, ఎం ఎస్ ఎం ఈ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి సీనియర్ అధికారులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రణాళిక అమలు పురోగతిని సమీక్షిస్తూ, గ్రామసభల ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సంబంధిత శాఖల కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ పంచాయతీలు, సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ అవసరాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వనరులతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి

# పనులను త్వరగా పూర్తి చేయాలి





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులముల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గల జి. పి. కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా ఉండేలా జాబితా రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు

# లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 18:** ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి జిల్లా పౌర సరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, సహకార, కార్మిక శాఖల అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత సంస్థలతో సమన్వయం చేసి, కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బ్యాంకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై నిర్లక్ష్యం వద్దు

**నాణ్యమైన భోజనం.. మెరుగైన వసతులు కల్పించాలి**

**డీడీ అంబాజీ**

**ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**





**జననినాదం, జైనూర్ 18:** ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అన్నారు. శుక్రవారం జైనూర్ మండలం పోచంలొద్ది ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, వసతిగృహం, భోజనశాల, వంటగదిని పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్య, భోజనం, వసతి సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం, మెరుగైన వసతులు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ముఖ్యంగా విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి శ్రమించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్‌రావు**

**జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడికి సన్మానం**



**జననినాదం,జైనూర్ 18:** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సుద్దాల శ్రీనివాస్ పార్టీ బలోపేతానికి శ్రమించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రషీద్ అన్నారు. శుక్రవారం జైనూర్‌లో శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గుర్తింపునిస్తూ బాధ్యతలు అప్పగిస్తోందన్నారు. కొత్త పదవి రావడంతో బాధ్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సీ సెల్‌ను మండల, గ్రామస్థాయిలో బలోపేతం చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పెందూరు ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీలు చిర్లే లక్ష్మణ్, ఆత్మరామ్, సీనియర్ నాయకులు అంబాజీరావు, మాజీ ఎంపీటీసీ అహ్మద్‌ఖాన్, సర్పంచ్ భూపతి, షేక్ అబ్బు, దుర్రే సుభాష్, యాదవ్‌రావు, సంజీవ్, దండుగుల మహేష్, ఆనంద్, లక్ష్మణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు: టీజేఏసీ



**కరీంనగర్ సెప్టెంబర్ 18:** పీఆర్‌సీ, పెండింగ్ డీఏలు, ఈహెచ్‌ఎస్, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణతో పాటు ఉద్యోగుల ఇతర సమస్యలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయాలు తీసుకోవాలని టీఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, టీజీవోల జిల్లా అధ్యక్షుడు, జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ టీఎన్‌జీవోల సంఘ భవన్‌లో టీజేఈజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సెప్టెంబర్ 18న జరగాల్సిన ప్రభుత్వ సమావేశం మరోసారి వాయిదా పడటంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా స్పష్టమైన కాలపరిమితితో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావించవద్దని, సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాస్వామ్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పత్తి చాటున గంజాయి పంట..!

**30 మొక్కలు... రూ.3 లక్షల విలువ**

**నిందితుడి అరెస్ట్... రిమాండ్‌కు తరలింపు**




**జననినాదం, తిర్యాణి 18:** పత్తి చేనులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని తిర్యాణి పోలీసులు పట్టుకున్నారు. గిన్నెదరి గ్రామానికి చెందిన కొడప రవి గుడిపేట గ్రామ శివారులోని తన పత్తి చేనులో గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. తనిఖీల్లో 30 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి సాగు చేస్తున్న కొడప రవిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. గంజాయి సాగు, విక్రయాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రెబ్బెన సీఐ సంజేయ్ హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి సాగు లేదా విక్రయాల సమాచారం తెలిస్తే పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన

**గణనాథుడి సన్నిధిలో మహిళల ప్రత్యేక పూజలు**



**జననినాదం,తాండూర్18:** తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణనాథుడి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. పండితులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన చేసి గణపతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. గణనాథుడి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మహిళలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా 'స్వచ్ఛతా హీ సేవా--2026' ప్రారంభం

**మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ సెప్టెంబర్ 18:** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా--2026' కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాలకవర్గ సభ్యులతో కలిసి పోస్టర్, ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు అన్ని డివిజన్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరీంనగర్‌ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. గార్బేజ్ పాయింట్ల తొలగింపు, వీధులు--పర్యాటక ప్రాంతాల శుభ్రత, తడి--పొడి చెత్త వేర్పాటుపై అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. సఫాయి మిత్రుల కోసం ఆరోగ్య శిబిరాలు, హెల్త్ కార్డులు, బీమా, పిపిఈ కిట్ల పంపిణీ వంటి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వాములై నగర పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం..



**జమ్మికుంట,సెప్టెంబర్ 18:** జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ శ్రీమతి మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి వసతి, లైటింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం మరియు పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు కోరారు...

# గణనాథుడి వద్ద పోలీసుల సేవా సందడి...!

**భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన డీఎస్పీ వంగా .రవీందర్ రెడ్డి.. పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణేష్ అన్నదానం**



**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్18:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు మణుగూరులో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మణుగూరు నూతన పోలీస్ స్టేషన్‌లో గణేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని మణుగూరు డీఎస్పీ వంగా .రవీందర్ రెడ్డి ప్రారంభించారు.

ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.డీఎస్పీ వంగా. రవీందర్ రెడ్డి స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించి సేవాభావాన్ని చాటుకున్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది కూడా అన్నదాన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మణుగూరు సీఐ పాటి. నాగబాబు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై రావుఫ్ సైతం భక్తులకు భోజనం వడ్డించి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.గణనాథుడి నామస్మరణతో పోలీస్ స్టేషన్ పరిసరాలు. మారిమోగాయి పోలీసులు విధి నిర్వహణతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావడం విశేషంగా నిలిచింది.ప్రజల భద్రతే ప్రధాన బాధ్యతగా పనిచేసే పోలీసులు సేవా కార్యక్రమానికి కూడా ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటారని పలువురు అభినందించారు.అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు భక్తులతో ఆప్యాయంగా మెలిగారు.భక్తి, సేవ, సామాజిక బాధ్యతలను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు పోలీస్ శాఖ ఇప్పటికే పలు చర్యలు చేపడుతోంది.ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచిస్తున్నారు.

ఉత్సవాల్లో భక్తి ఉత్సాహంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.ప్రతి ఒక్కరూ శాంతియుతంగా గణేష్ నవరాత్రులను నిర్వహించాలని పోలీసులు పిలుపునిస్తున్నారు.

నూతన పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పోలీస్ అధికారులు స్వయంగా అన్నప్రసాదం వడ్డించడం పలువురిని ఆకట్టుకుంది.ప్రజలకు సేవ చేయడమే పోలీస్ శాఖ లక్ష్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.గణనాథుడి ఆశీస్సులతో మణుగూరు ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అధికారులు ఆకాంక్షించారు.ప్రాంతంలో గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా సాగాలని కోరుకున్నారు.అన్నదానం అనంతరం భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.మణుగూరు పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ సేవా కార్యక్రమం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది.గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తి వాతావరణంలో అన్నదానం నిర్వహించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

సీఐ నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, రావుఫ్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

ఈసందర్భంగా భక్తులు,స్థానికులు పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు.

# జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఆసుపత్రి పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**
**ఓపీ, ఐపీ సేవలతో పాటు సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి**
**ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**
**85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అంతర్గత రహదారులు, లైటింగ్ ఏర్పాటు చేయాలి**
**రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**గోదావరిఖని18:**రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు, ఓపీ, ఐపీ సేవలు, సర్జరీలు, ప్రసవాల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,500 నుంచి 1,600 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నందున, ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఇన్‌పేషెంట్ సేవలను కూడా మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో చేపట్టిన పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పరిధిలో సర్జరీల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వైద్య కళాశాల అందుబాటులో ఉండటంతో అన్ని విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని క్రమం తప్పకుండా సర్జరీలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య నిపుణుల సేవలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలిఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ బ్లాకేజీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిరంతరం పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని తెలిపారు.నూతన ఆసుపత్రి భవనం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి.85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అవసరమైన అంతర్గత రహదారులు, లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్టీపీ సమీపంలో అవసరమైన లెవలింగ్ పనులను చేపట్టి, ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బందికి రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌డా. హిమబిందు, ఆర్ఎంఓ డా. కృప బాయి, టీజీఎంఐడీసీ ఏఈ విక్రమ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి**
**డిజిటల్ క్రాప్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి**
**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలి**
**ఆయిల్‌పామ్, మైక్రో ఇరిగేషన్ పథకాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**
**గ్రామాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**
**అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలి**
**రామగిరి మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**కమాన్ పూర్,సెప్టెంబర్ 18:**ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.రామగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, ఉద్యానవనం, తాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూమండలంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 809.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన నేపథ్యంలో సాగు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వానాకాలం 2026లో మండలంలో 12,467 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినందున రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండలంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 119.2 మెట్రిక్ టన్నుల యూరియా, 45.5 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 24 మెట్రిక్ టన్నుల ఎంఓపీ నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో ఎరువుల విక్రయాలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.డిజిటల్ క్రాప్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి.మండలంలో డిజిటల్ క్రాప్ సర్వే 52.63 శాతం పూర్తయినందున మిగిలిన సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వాలంటీర్ల సహకారంతో ప్రతి రైతు సంబంధించిన పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెంచాలి**

బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా 250 మంది విద్యార్థులు చేరిన నేపథ్యంలో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలో కొత్తగా ప్రారంభించిన 9 ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న రెండు జతల యూనిఫారాలు, షూలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదును పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు.గత ఎస్ఎస్‌సీ పరీక్షల్లో కేజీబీవీలో 165 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 161 మంది ఉత్తీర్ణులైన నేపథ్యంలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని 7 పాఠశాలల్లో ఏఐ ఆధారిత విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యార్థులకు టిఫిన్, పాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

**ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి**

2026-27 సంవత్సరానికి జిల్లాకు కేటాయించిన 1,150 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని సాధించేలా మండలంలో ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలని ఆదేశించారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఎకరానికి 57 మొక్కలను 9ఐ9 మీటర్ల దూరంలో నాటేలా రైతులకు అవగాహన కల్పించాలని, అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటికే 60 మంది రైతులు 171 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టినందున మరింత మంది రైతులను ప్రోత్సహించాలని సూచించారు.మైక్రో ఇరిగేషన్‌పై రైతులకు అవగాహన కల్పించాలి.బిందు, తుంపర సేద్య పథకం ద్వారా తక్కువ నీటితో అధిక ఉత్పత్తి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రైతుల కేటగిరీ ఆధారంగా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**

మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్పంచులు గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలపై రూపొందించిన అంచనాలు, పంపిన ప్రతిపాదనల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఆదివారంపేట, బేగంపేట, బుడావారంపేట, చందనాపూర్, జల్లారం, లద్నాపూర్, లోంకకేశారం, ముస్త్యాల, నాగేపల్లి గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు ప్రతిపాదించిన పైప్‌లైన్ విస్తరణ, కొత్త కాలనీలకు నీటి సరఫరా, బైపాస్ లైన్ తదితర పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సక్రమంగా అందించాలి.మండలంలోని 48 అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది హాజరు, పిల్లల హాజరు, పోషకాహార పంపిణీని అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలు, 3--6 సంవత్సరాల పిల్లలకు వేడి భోజనం, 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు తదితర పోషకాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు.పోషణ్ అభియాన్ ద్వారా పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు అవగాహన, కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. ఎస్.ఏ.ఎం ఎం.ఏ.ఎం. పిల్లల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సీమంతాలు, సుపోషణ్ దివస్, అక్షరాభ్యాసం, పరిసరాల పరిశుభ్రత వంటి కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, డిప్యూటీ సీఈవో సంజీవ రావు, డీఎల్పిఓ కొమురయ్య , ఎంపీడీవో శైలజా రాణి, తహసీల్దార్ సుమన్, గ్రామాల సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460